# 4

# “ఇక్కడ ఘటసర్పాలుంటాయి!”

మనుష్యులు ప్రపంచ పటాలను గీయ నారంభించినప్పుడు, భూమిలో ఎక్కువ భాగం పరిశీలించబడలేదు. ఆరంభపు పటాలు తయారు చేసేవారికి, తెలియని ప్రాంతాలు అపాయకరమైనవిగాను అనేకమైన మిథ్యా జీవులతో నిండియున్నట్టుగాను భ్రమ ఉండేది. అతి ప్రాచీన పటాల్లో ఒకటి చూచినట్టు నాకు జ్ఞాపకముంది. అందులో తెలియని ప్రాంతాలను బాణం గురుతుతో సూచిస్తూ, “ఇక్కడ ఘటసర్పాలుంటాయి!” అని తెలియజేసారు.[1]

నేడు అనేకులకు, ప్రకటన గ్రంథము తెలియని ప్రాంతమని, తొలి పటాలు గీచినవారికి గల భయంవంటి భావన ఉంది. “ఇక్కడ ఘటసర్పముందని” నిజంగానే భయపడేవారిని అనవచ్చు, ఎందుకంటే ప్రకటనకు మధ్యలో “పది తలలును ఏడు కొమ్ములునుగల ఎఱ్ఱని మహా ఘటసర్ప”ముంది (12:3). ఈ గ్రంథపు పరిధితో ఆ మహా ఘటసర్పానికి తోడు, యింకను వింతైన భీతిని గొల్పే జంతువులు కూడ ఉన్నాయి: వెనుకను ముందును కన్నులు గలిగి రెక్కలుగల జీవులు (4:6–8), తేళ్ల కొండెలవంటి తోకలు గల మిడతలు (9:3–11), ఏడు తలలుగల భయంకరమైన మృగము (13:1, 2), కప్పలవలె కన్పించే మూడు దురాత్మలు (16:13, 14)! ప్రకటన భయకంపితులైన ప్రయాణికులకు – ఈ వింతైన జంతువుల సుందరమైన ప్రకృతి దృశ్యాలు భీకరంగా గోచరిస్తాయి.

ఈ పాఠము, తరువాత పాఠంలోని ఉద్దేశం – పరిచయంలేని పటముల భాషతో పరిచయం కలిగియుండడం. సాధారణమైన గుర్తులను, ప్రకటన గ్రంథంలోని ప్రత్యేకమైన గుర్తులను  చూద్దాం.

## గుర్తులనగానేమి?

“Symbol” అనేది రెండు పదముల కలయికయైన నామవాచకం = *sun*[2] (“తో”) *ballo* (“విసరు”). “Symbol” అంటే, అక్షరార్థంగా “కలిసి విసరినది.” “Symbol” అనేది స్పృశించగలిగినది, – స్పృశించలేనిది – అనే రెండు భావాలు “కలిసి విసరు” అనేదానిలో కన్పిస్తాయి.[3] “సంబంధముతోను, పోలికతోను లేక సాంప్రదాయంతోను, ప్రత్యేకించి అదృశ్యమైనదానిని సూచించడానికి దృశ్యమైన పదార్థ సంబంధమైన వస్తువును ఉపయోగించడం – ఒకదాన్ని సూచించడానికి మరొకదాన్ని ఉపయోగించడాన్ని” గురుతు అని నిఘంటువు నిర్వచిస్తుంది.[4]

గుర్తులను జనులు అనుదిన జీవితంలో వినియోగిస్తారు. సీసాలమీద పుర్రె మరియు

అడ్డముగా పెట్టిన ఎముకల గురుతు ఉన్నట్టయితే, అందులో విషముందని మనం అనుకుంటాం. గనుక పిల్లలకు అందని చోట దాన్ని ఉంచుతాం. పుర్రె, పుర్రెకు అడ్డంగా పెట్టిన ఎముకలు, విషాన్ని చిత్రించవు; కాని, అవి విషానికి *గురుతై* ఉన్నాయి. అమెరికాలో ఎడిటోరియల్ కార్టూన్సు తరచుగా ఏనుగు, గాడిదలను చిత్రిస్తూ ఉంటాయి.[5] ఏనుగు రిపబ్లికన్ రాజకీయ పార్టీకిని, గాడిద డెమొక్రెటిక్ పార్టీకిని సూచనలుగా ఉంటాయి.

జీవితంలోని ప్రతి పరిధికి చెందిన గురుతులతో ప్రకటన గ్రంథం నిండియుంటుంది. మనం ప్రకటనను అర్థం చేసికోవాలంటే, "యివి సంబంధాన్ని బట్టిగాని సమైక్యతను బట్టిగాని వేరొక పదానికి ప్రాతినిధ్యమిస్తుందని" మనం గ్రహించాలి. దృశ్యమైన సంగతులు, అదృశ్యమైన సత్యాలకు ఉపయోగించబడ్డాయి.

ప్రకటనలో సమస్తం గురుతుల భాషయే కాదు. యోహాను 1:4 ప్రస్తావనలో, యోహాను అనే నిజమైన వ్యక్తిని అది సూచిస్తుందే గాని "అదృశ్యమైన భావనను" కాదు. దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్మలను సూచించేవి (1:1, 4, 5) దైవత్వంలోని వ్యక్తులను గూర్చియే గాని, మనం కనుగొనవలసిన కొన్ని రహస్య సత్యాలను గూర్చి కాదు. ప్రకటన అనేది అలంకారయుతమైన, అక్షరార్థ భాషా సమ్మేళనమై ఉంది. అది ప్రకటన సాహిత్యం గనుక, అలంకార భాష అందులో అధికంగా ఉంటుంది.

## గురుతులకు అర్థమేమో మనం ఎలా తెలిసికోగలం?

అలాటి గ్రంథాన్ని ఒక వ్యక్తి చదివేటప్పుడు, "పాటించవలసిన అంతర్గతమైన కొన్ని సూత్రాలను – ప్రకటన తొలి పాఠకులు గ్రహించి గౌరవించారు"[6] ఆ "సూత్రాలను" గూర్చి కొన్ని ఆలోచనలను పంచుకొంటాను:

ఇందులో గ్రహించవలసిన అతి ముఖ్యమైన సూత్రం ఏమైయుండవచ్చునంటే: *ప్రకటన గ్రంథము గురుతుల ద్వారా దాని సందేశాన్ని వ్యక్తపర్చుతుందని గ్రహించి, ఆ ప్రకారమే వ్యాఖ్యానించు.* అంటే, ప్రకటనలో మనం చదివేది ఎక్కువగా గురుతులతో కూడినదైయుండగా, "మనం దాన్ని సంధించేటప్పుడు, మామూలు వ్యాఖ్యాన పద్ధతిని మార్చివేయి."[7]

> విశేషంగా వాటిని తీసికోవలసిన ఏదైన కారణం లేకుంటే,[8] లేఖనంలో ఏ భాగంలోని మాటలనైనను దాని తేటైన సహజమైన భావంలో సాధారణంగా అర్థం చేసికోవాలి. నమ్మకము ఎల్లవేళ్లల అక్షరార్థమైన భావాన్ని యిష్టపడుతుంది, ఒకడు దాన్ని వేరుగా తీసికొన్నట్టయితే, దానికి హేతువు చూపవలసినవాడైయుంటాడు. ప్రకటనలోని విషయం ఆలాటిది కాదు. ఈ గ్రంథంలో, పటముల రూపంగా చెప్పబడింది, అక్షరార్థంగా తీసికొనడానికి మంచి హేతువు లేకున్నట్టయితే, గురుతులను ఒకడు అలంకార రూపంగానే తీసికోవలసియుంటుంది.[9]

"లేఖనం ఏమి చెప్పుతుందో దాని అర్థం అదే, అది ఏది ఉద్దేశిస్తుందో అదే చెప్పు తుంది" అని నేను చిన్నవాడనైయుండగా చెప్పేవారు. అక్షరార్థమైన భాషతో ఆ తత్వం బాగానే పనిచేస్తుంది – మరియు బైబిల్లో ఎక్కువ భాగం అక్షరార్థమైన భాషలో రాయబడి

యుంది – కాని ఆ తత్వం గురుతుల భాషకు సరిపోదు, "గురుతుల భాషకు అర్థం అది కాదు అదే అర్థంతో అది చెప్పబడదు."

"గురుతులను విశేషంగా తీసికోవాలని" మనం గ్రహించినప్పుడు, అలంకారపు భావాన్ని కనుగొనే సవాలును ఎదుర్కొనడానికి మనం సిద్ధంగా ఉన్నాం. అది మనం ఎలా చేయగలం? అప్పుడప్పుడు, లేఖనమే గురుతులను వివరించడానికి సహాయ పడుతుంది.[10] ఉదాహరణకు, ఏడు దీపస్తంభములు 1వ అధ్యాయంలో ఆసియలోని ఏడు సంఘములను సూచిస్తున్నట్టు మనం చెప్పబడ్డాం (1:12, 20) మరియు ధూపద్రవ్యముగల పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు (5:8).

కొన్నిసార్లు సందర్భం సహాయపడుతుంది. ఉదాహరణకు, 1వ అధ్యాయంలో, 4వ వచనంలోని "ఏడాత్మలు" పరిశుద్ధాత్మయని సందర్భం తెలుపుతుంది.[11]

మరల, సాధారణంగా ప్రకటన (అపోకలిప్టిక్) సాహిత్యంలో ఉపయోగించబడిన గురుతులను గుర్తించడంవలన మనకు కొన్నిసార్లు సహాయం లభిస్తుంది. ఉదాహరణకు, ఆలాటి సాహిత్యంలో, ఒక కొమ్ము అధికారాన్ని సూచిస్తాది.

చారిత్రక పూర్వపరాలతో పరిచయం కలిగియుండడం సహాయకారి అవుతుందనేది ముఖ్యమైన విధానం. ప్రకటన "నిశ్చయంగా సమకాలిక సంభవాలలోను పరిస్థితులలోను పాతుకొని పోయినందున వాటి పొందికతోనే దానిని వ్యాఖ్యానించవలసియుంది" అని విలియం హెండ్రిక్‌సెన్ అన్నాడు.[12] చారిత్రక పూర్వ పరాలకు తరువాత పాఠంలో రోమా సామ్రాజ్యపు చరిత్రను క్లుప్తంగా యిస్తాను.

పాత నిబంధనను బాగుగా ఎరగడంవలన మనం బహుగా సహాయం పొందగల విధానం ఒకటైయుంది. నాలుగువందలకంటె ఎక్కువైన పాత నిబంధన రెఫెరెన్సులు ప్రకటన గ్రంథంలో కనిపిస్తాయి. తరువాత పాఠంలో పాత నిబంధన రెఫెరెన్సులు అనేకాలు పేర్కొని ప్రకటనలో అవి ఎక్కడ కన్పిస్తాయో చూపుతాను.

మన వ్యాఖ్యానానికి ఆరంభ స్థానం మనకు దొరకగానే, వ్యాఖ్యాన శాస్త్ర సూత్రాలను (బైబిలు వ్యాఖ్యానాన్ని) మనం వర్తింపచేయాలి. అలంకారపు భాషకు సంబంధించి, రెండు ప్రాథమిక సూత్రాలను మనం అనుసరించాలి. మొదటిది, అది దేన్ని సూచిస్తుందో దానితో చిత్రాన్ని పొందికపరచు పటం లక్షణాలను మరియు సూచింపబడిన వ్యక్తి లేక విషయములోని లక్షణాలను, వాటికున్న పోలికలను గుర్తించుటవలన జరుగుతుంది. ఉదాహరణకు, లూకా 13:32లో, ప్రభువైన యేసు హేరోదును నక్క అని అంటాడు. నక్క యొక్క గుణలక్షణాలను హేరోదు లక్షణాలతో పోల్చినప్పుడు, హేరోదు యొక్క తంత్రముగల స్వభావమును, కపటమును సూచిస్తున్నట్టు విదితమౌతుంది. అలాగే, ప్రకటనలో స్థానిక సంఘాలు దీపస్తంభాలుగా సూచింపబడ్డాయి. ఆ దినాల్లో దీప స్తంభముల ఉద్దేశాన్ని, చీకటిమయమైన లోకంలో దీపాలుగా ఉండాలని క్రైస్తవులకు యివ్వబడిన సవాలును మనం ఆలోచించినప్పుడు (మత్తయి 5:14; ఫిలిప్పీ. 2:15, 16), అర్థం స్పష్టంగా కన్పిస్తుంది. సత్యమైన వెలుగును ఎత్తిపట్టవలసిన బాధ్యత సంఘం మీద ఉంది.[13]

అలంకార భాషకు సంబంధించిన రెండవ ప్రాథమిక సూత్రమేమంటే – అలంకారాన్ని

పట్టి పట్టి చూడకూడదు. "మొటిమల ప్రాముఖ్యతను చూడకు" అని ఒక వ్యక్తి అన్నాడు. ఒక ఉద్దేశాన్ని వ్యక్తపరచడానికి ఒక చిత్రం ఉపయోగించబడుతుంది; ప్రతి వివరము ముఖ్యమని యెంచినట్టయితే, రూలు ప్రకారం, చిత్రానికి మనం అన్యాయం చేసినవారమై ఉంటాం. ఉదాహరణకు, దేవుని ప్రజలు గొర్రెలని పిలువబడ్డారు (యోహాను 10:16), అలా అన్నంత మాత్రాన క్రైస్తవులు ఉన్నితో కూడి, గడ్డి తింటారని అర్థం కాదు. ఈలాటి సామాన్య జ్ఞాన సూత్రం ప్రత్యేకంగా ప్రకటనకు అవసరమైయుంది. రే సమ్మర్స్ యిలా నొక్కి చెప్పాడు: "వివరములలో ఎక్కువ భాగం దృశ్య సంబంధమైన ప్రభావం కొరకే గాని లేఖన భాగంలోని సునిశితమైన భావాన్ని కలపడానికి కాదు. దర్శనపు వివరాలు ప్రాధాన్యత కలిగియుండవచ్చు, కాని అధికంగా దృశ్యాన్ని చూపడానికి మాత్రమే ఉపయోగించబడ్డాయి."[14]

సమాంతరాన్ని గీద్దాం: ఒక సైనిక విన్యాసాన్ని చూస్తున్నావనుకో. అలంకరింపబడిన ఒక ప్రదర్శన వస్తువు ముందు పోతూ ఉంటుంది.[15] అది పువ్వులతో నింపబడి "అభివృద్ధికి స్ఫూర్తి" అనే సంకేతం పూలతో కూర్చారు. అందులో ఉన్న ప్రతి రోజా, ప్రతి వైలెట్, ప్రతి డైజీల భావాన్ని అడుగుతావా – లేక ప్రతి పువ్వు "అభివృద్ధి స్ఫూర్తికి" కాంట్రిబ్యూట్ చేసేదిగా నీవు చేస్తావా? అలాగే, ప్రకటన చదువుతుండగా, మొత్తం మీద యిస్తున్న సందేశాన్ని మాత్రమే చూడాలి గాని వివరాలలో పూర్తిగా మునిగిపోకూడదు.

ప్రతి దృశ్యాన్ని మనం అవగాహన చేసుకునేటప్పుడు, మూడు మెట్లగుండా పోవలసి యుంటుంది: (1) "పెద్ద చిత్రం వైపు" – ప్రాథమిక సందేశాన్ని చూడు; (2) ఆ సందేశానికి వివరాలు ఏమైనా కలుపుతాయా అని వివరాలను పరిశీలించి చూడు; (3) దాని దృష్టిని నీవు కోల్పోకుండునట్లు "పెద్ద చిత్రాన్ని" మరలా చూడు.[16]

అలంకార భాషకు సంబంధించిన ప్రత్యేకమైన వాఖ్యాన శాస్త్ర సూత్రాలతో పాటు వ్యాఖ్యాన శాస్త్ర సామాన్య సూత్రాలలో అనేకాలు ప్రకటన పఠనంలో వర్తిస్తాయి.[17] వాటిలో కొన్నింటిని నీవు యిక్కడ జ్ఞాపకం ఉంచుకోవచ్చు.

*అస్పష్టమైన లేఖన భాగం మీద ప్రధాన సిద్ధాంతాన్ని ఎన్నడూ ఆధారం చేసికోవద్దు.* ప్రకటనలోని గురుతుల లేఖన భాగం మీద ప్రాథమికంగా ఆధారం చేసికొన్న ఏ ఉపదేశాన్నైనా అనుమానించవలసియుంటుంది. భూసంబంధమైన యెరూషలేములో అక్షరార్థంగా యేసు వెయ్యేళ్లు పరిపాలిస్తాడనే సిద్ధాంతం ఈ సూత్రాన్ని వ్యతిరేకిస్తుందన డానికి ఉదాహరణగా ఉంది.

*మరోచోటనున్న స్పష్టమైన ఉపదేశాన్ని ఖండించే విధానంలో అలంకార భాషతో కూడిన లేఖన భాగాన్ని ఎన్నడూ వ్యాఖ్యానించకు.* ఈ సూత్రాన్ని అతిక్రమించే ఉదాహరణ యెహోవా సాక్షులది. కేవలం 144,000 మంది మాత్రమే పరలోకానికి వెళ్లతారు మిగిలిన నమ్మకస్థులు పునరుద్ధరింపబడిన భూమిమీద నివసిస్తారని వారు ఉపదేశిస్తారు. ఈ ఉపదేశము 1 పేతురు 1:3–5ను యింకను యితర లేఖన భాగాల బోధను అతిక్ర మిస్తుంది. నమ్మకమైనవారందరు పరలోకం వెళ్లతారని ఈ లేఖనాలు బోధిస్తున్నాయి. అక్షరార్థమైన భాషకు అలంకార భాష రమ్యతను చేకూర్చవచ్చును గాని, అది భిన్నంగా మాత్రం బోధించదు. క్రొత్త నిబంధనలోని యితర స్థలాల్లో కన్పించని ఏ ఉపదేశము

ప్రకటనలో కన్పించదు. అందునుబట్టి, ప్రకటనలోని ఉపదేశం క్రొత్త నిబంధనలోని యితరచోట్ల కన్పించే స్పష్టమైన ఉపదేశంతో పొందిక కలిగియుండాలి.

ప్రకటన పఠనానికి ఒక సాధారణమైన సూత్రము ప్రత్యేకమైన ప్రాముఖ్యత కలిగియుంది: *భాష రూపకాల అర్థము మారవచ్చునని గ్రహించు.* ఒక గురుతు ఒక సెట్టింగులో ఒక భావాన్ని కలిగియుండవచ్చు మరో సెట్టింగులో దానికి వేరైన భావం కలిగియుండవచ్చు. ఉదాహరణకు ప్రజలు గొర్రెలుగా చెప్పబడినప్పుడు (యెషయా 53:6; 1 పేతురు 2:25), దైవప్రేరేపితుడైన లేఖకుని మనస్సులో గొర్రెలలో తేలికగా చూడదగిన గుణాలను దృష్టిలో ఉంచుకున్నాడు. మరోవైపు, ప్రభువైన యేసు గొర్రెకు పోల్చబడినప్పుడు (యెషయా 53:7; అపొ. 8:32; యోహాను 1:29; ప్రకటన 5:6 చూడు), గొర్రెకున్న స్వాభావికమైన మంచి గుణాలను మనస్సులో ఉంచుకున్నాడు.

గురుతులు ఎక్కడ కన్పించినా, అవి ఏ సందర్భంలో ఉన్నా, ఎల్లప్పుడు అవి ఒకే భావాన్ని కలిగియుంటాయనే ఊహమీద ఆధారపడిన కొన్ని వ్యాఖ్యాన విధానాలు ఉన్నాయి; అయితే అది తప్పుడు ఊహ. పాత నిబంధన రిఫెరెన్సులను ప్రకటనలోని అదే ప్రయోగాన్ని పోల్చి తరువాత పాఠంలో మనం చూచేటప్పుడు, మనం "మలుపు" కొరకు చూడాలి – అర్థంలో కూడ "మలుపు" ఉన్నట్టు మార్పు చూపుతుంది. పోలికను గాని తారతమ్యాన్ని గాని తేడానికి ఒకే రకమైన గురుతులు ఉపయోగింపబడినట్లు తరువాత చదువుతాం. 1వ అధ్యాయంలోని ఏడు దీపస్తంభములు (సంఘములు) మరియు 4వ అధ్యాయంలో ఏడు దీపములు (పరిశుద్ధాత్మ) ఉదాహరణగా చూడవచ్చు. 12, 17 అధ్యాయాల్లో ఉన్న యిద్దరు స్త్రీల ఉదాహరణ (ఒకటి పరిశుద్ధమైనది, మరియు ఒకటి వేశ్య).

మరొక వ్యాఖ్యాన సూత్రాన్ని కూడ మనం గమనించవచ్చు, కాని ప్రస్తుతానికి యివి సరిపోతాయి. ఇవ్వబడిన సలహాలన్నీ కొన్నిసార్లు సహాయపడవని మనం ఎరుగవలసి ఉంటుంది. ఒక్కొక్క సందర్భంలో, ఒక్కొక్క గురుతు యొక్క భావం కేవలం మనకు తెలియదని ఒప్పుకోవలసివస్తుంది. అలాటిది తటస్థించినప్పుడు, హ్యాగో మోక్కార్డ్ మనకు గుర్తుచేసినట్టు, "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును" అని అంగీకరించి తీరాలి (ద్వితీయో. 29:29). అలాటి సందర్భంలో దేవుని వాక్యానికి కలపడంగాని లేక వ్రాయబడినవాటిని అతిక్రమించడంగాని చేయకుండ జాగ్రత్తపడాలి (1 కొరింథీ. 4:6; ప్రకటన 22:18, 19) మరియు అభిప్రాయాలు దేవుని ప్రజల పొందికను కలతపరచేలా ఎప్పుడూ రానీయకూడదు (సామెతలు 6:19; రోమా 14:19, 22; హెబ్రీ. 13:1).[18]

## వివిధ రకాలైన గురుతులలో కొన్ని ఏవి?

అనేక రకాలైన గురుతులు ప్రకటన గ్రంథంలో ఉపయోగింపబడ్డాయి, కాని వాటిలో నాలుగు బహుగా ఉపయోగించబడ్డాయి: (1) సంఖ్యలు గురుతులుగా వాడబడ్డాయి, (2) పాత నిబంధనలోనుండి గురుతులు, (3) చారిత్రక పూర్వగాధనుండి గురుతులు, (4) ప్రకటనకే ప్రత్యేకంగా చెందిన గురుతులు. గురుతులను ఎలా అర్థం చేసికోవాలో ఉదహరించడానికి, వీటిలో మొదటి రకాన్ని ఈ పాఠంలో చదువుదాం. తరువాత పాఠంలో

మిగిలిన మూడింటిని చూద్దాం.

ప్రకటనలో బహు ముఖ్యమైన గురుతులుగా సంఖ్యల ప్రయోగమే అయ్యుండవచ్చు. సమ్మర్స్ యిలా కామెంట్ చేశాడు:

> ఆరంభ దినాల్లో, భాష మిక్కిలి ప్రాచీన దశలోను, పదముల కూర్పు తక్కువగాను ఉన్నప్పుడు, ఒకే హెబ్రీ పదం అనేక విధములైన భావాల బాధ్యతను వహించవలసి వచ్చేది. అట్టి పరిస్థితుల్లో మనం పదాలు ఎలా ఉపయోగిస్తామో అప్పటి జనులు అలాగే సంఖ్యలను ఉపయోగించేవారు. అవి నైతిక గురుతులుగా లేక ఆత్మ సంబంధమైన సత్యానికి గురుతులుగా ఉండేయి. ఒక సంఖ్య ఒక ప్రత్యేకమైన భావనను తెలిపేది ... అలాటి సంఖ్యలు ... గణిత సూత్రాన్ని మనం ఉపయోగించినప్పుడు వ్యాఖ్యానించినట్టు అక్షరార్థమైన ఖరారుగా చదువబడకూడదు.[19]

(సంఖ్యలు అలంకార ప్రాధాన్యతను ఎలా సంక్రమించుకొన్నాయో ఉదాహరణగా, "పదమూడును" కొందరు దురదృష్టంగా తలంచడంలో కన్పిస్తుంది.[20])

నీవు ప్రకటన గ్రంథాన్ని చదువుతూ అంకె వచ్చిన ప్రతి చోట ఎర్ర పెన్నాతో గుర్తు పెట్టినట్టయితే, పేజీలు మీజిల్స్ వ్యాధి వచ్చినట్టు కన్పిస్తాయి.[21] నేను ప్రకటనను ఉపదేశించేటప్పుడు, ఆ గ్రంథంలో కన్పించే సంఖ్యల జాబితాను వ్రాసి యిస్తాను. అప్పుడు, ఈ సంఖ్య గురుతులన్నీ మూడు అంకెలు (సంఖ్యల్లో) నుండి, అంటే: "మూడు," "నాలుగు," "పది" అనేవాటిలోనుండి వచ్చాయని చూపడానికి ప్రయత్నిస్తాను.

"మూడును" అనేకులు దేవునికి గురుతుగా ఆలోచిస్తారు. తల్లి, తండ్రి, బిడ్డ మధ్య ప్రేమ భావనగా కొందరు ఊహిస్తారు. "త్రిమూర్తులు"[22] అనే భావనకు యిది ఆరంభ తలంపుగా విడిచి ప్రకాశించియుండవచ్చు: తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ "ముగ్గురై యున్న" అనే భావనకు యిది తొలుత మెల్ల మెల్లనైన ప్రకాశమైయుండవచ్చు. "లేఖనమంతటిలో దీని ప్రయోగాన్ని ఆలోచించినచో, పూర్ణమైన క్రమబద్ధమైన దానంతటికి గురుతుగానున్నట్టు మూడు కన్పిస్తుంది" అని హోమర్ హెయిలీ అన్నాడు.[23]

రెండవ కీలకమైన అంకె "నాలుగు"ను "కాస్మిక్ అంకెగా"[24] – సృష్టి అంకెగా భావించబడింది. ఇది: ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర అనే నాలుగు దిక్కులను బట్టి యిలా భావింపబడియుండవచ్చు. ప్రకటనలో, తరచుగా "నాలుగు" మానవ జాతినంతటిని సూచిస్తుంది.

"పది" దగ్గరకు రాకముందు, మూడు, నాలుగు కలగలుపులను "ఏడు"తో ప్రారంభించుదాం (మూడును నాలుగుతో కూడు[25]). ప్రకటనను ఊరకే చదువుకొంటూ వెళ్లే వ్యక్తికి సయితం "ఏడు" అనే అంకె యాభై కంటె ఎక్కువ సార్లే కన్పిస్తుంది.[26] "ఏడు" – "హెబ్రీయులకు బహు పవిత్రమైన అంకె."[27] – పరిపూర్ణతను అది సూచిస్తుంది (దేవత్వము ప్లస్ విశ్వం అనేది ఉన్నదానంతటికి సమానం).

వీటితో మరొక కలగలుపు "పండ్రెండు" (నాలుగు మూళ్లు). "పన్నెండు" లేఖనాల్లో తరచుగా కన్పిస్తుంది: ఇశ్రాయేలు పండ్రెండు గోత్రాలు, పన్నిద్దరు అపొస్తలులు వగైరాలు. "పన్నెండును" పన్నెండుతో హెచ్చించితే ("144" వంటిది) ప్రకటనలో తరచుగా కన్పిస్తుంది. పన్నెండు అనేది దేవత్వము, సృష్టి అనేదానితో కూడ కలిసిపోతుంది

(ఉన్నదంతా), అది సంపూర్ణత అనే ఉద్దేశాన్ని కూడ కలిగియుంటుంది. హెబ్రీ భావనలో, మత సంబంధమైన సంపూర్ణతకు సాధారణంగా జతకూడి యుంటుంది.

ప్రకటనలో మూడవ కీలక సంఖ్యయైన "పది"కి యిప్పుడు మనం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం. "పది" అనే సంఖ్య సంపూర్ణతకు కూడ, లేక శక్తి అనేదానికిని సూచనగా ఉంది. ఇది మనిషికి "పది" వ్రేళ్లు ఉన్నందున కూడా యిది వచ్చియుండవచ్చు.[28] "పది" మానవ జాతికి దగ్గర సంబంధం కలిగియున్నందున, ఈ సంఖ్య మానవ సంపూర్ణతకు ప్రత్యేకమైన సూచనగా ఉంది. "పదిని" పదిచేత హెచ్చించినప్పుడు, అది యింకను అధిక ప్రాధాన్యతను సంక్రమించుకొంటుంది (100ను లేక 1000 కూడా చేయవచ్చు).[29] "పదికి" సంబంధించిందే "అయిదు" (పదిలో సగం). "అయిదు" ఒకే చేతిలోని వ్రేళ్లయినందున, పరిమితియైన బలము లేక కాలమును గుప్తం చేస్తుంది.

దానితో "ఒకటి" అనే ప్రాథమిక అంకెను గూర్చి క్లుప్తంగా ప్రస్తావించవలసి వస్తుంది. "ఒకటి" అనే అంకె ఏకత్వమనే భావనను చూపుతుంది (17:13 చూడు); అయితే ప్రకటనలో, అది ప్రధానంగా "ఒక గంట," అనేది ఒంటరిగా నిలిచినదై పోలికను బట్టి బలహీనమైనదిగా నిలిచియుంటుంది ("ఒక గంట" అనేది తొందరలో గతించిపోయే తక్కువ సమయాన్ని సూచిస్తుంది). మన పఠనంలో ఎక్కువ ప్రాముఖ్యత కలిగింది ఒకటిని రెండంతలు చేసే రెండు. "రెండు" అనేది రెండంతలు చేయడం. నెంబరు రెండు అనేది ఎక్కువ ప్రాముఖ్యతను సూచిస్తుంది – మన పఠనంలో "రెండు" అనే అంకె బలపరచునది (ప్రసంగి 4:9–11; ద్వితీయో. 17:6; 19:15; లూకా 10:1లను చూడు). ఇద్దరు సాక్షులను గూర్చి మనం చదువుతాం (11:3). రెండుచే హెచ్చింపబడి బలపరచబడిన సంఖ్యలను కూడ మనం చూస్తాం.

ప్రకటనలో కన్పించే మిగిలిన అనేక సంఖ్యలలో ముందుగా చర్చించబడినవాటి కలపడాలనుండి ఏర్పడ్డవే. నేను సంపూర్ణమైన జాబితాను యివ్వకముందు, మనం తిరిగి అతి ప్రాముఖ్యమైన "ఏడు" అనే అంకెకు తిరిగి వద్దాం – ఈ అంకెనుండి ఒక మూలమును ఆలోచించు.[30] ఉదాహరణకు, "ఆరు" అనే అంకెను చూడు. ఆరు ఏడు కంటె ఒకటి తక్కువ. "ఏడు" సంపూర్ణతను సూచిస్తున్నందున, ఆరు అసంపూర్ణతను లేక కీడును సూచిస్తుంది.[31] ఆరు దాదాపుగా ఏడు గనుక, "ఆరు"లో మోసం కూడ యిమిడియుంది. కడకు "ఆరు" నాశనాన్ని ముందుగా చెప్పడానికి ఉపయోగించబడింది. 13:18లో అమర్యాదగల "666" నొద్దకు మనం వచ్చేటప్పటికి ఈ విషయాన్ని మనస్సులో ఉంచుకో.

"ఏడు"నుండి బహు ఆసక్తిని కలిగించే శబ్దవ్యుత్పత్తి "3½" అనే అంకె, (ఏడులో సగం). "ఏడు" పరిపూర్ణతను సూచిస్తున్నందున "3½" అపరిపూర్ణతను చెప్పుతుంది. ప్రకటనలో ఈ అంకె సాధారణంగా శోధన, కష్టము, (మంచి రోజు ముందుందని గుప్తం చేస్తూ) పరీక్ష అనేవాటిని సూచిస్తుంది. "3½"ను వ్యక్తపరచడానికి ప్రకటనలో పలు విధానాలున్నాయి. ఉదాహరణకు, "42 నెలలు," "1,260 దినాలు" – "3½ సంవత్సరాలని" చెప్పడానికి వేరు మార్గాలు. "కాలము, కాలములు, అర్ధకాలము" అనే ప్రత్యేకించి ఆకర్షణీయమైన ప్రయోగముంది. ప్రకటన 12లో, "వెయ్యిన్ని రెండువందల అరవై దినములు" (6 వ.) అనేది "కాలము, కాలములు, అర్ధకాలము" అనేదానికి

పర్యాయంగా ఉపయోగించబడింది (14 వ.).[32] "కాలము, కాలములు, అర్ధకాలము" అనేది "3½ సంవత్సరాలు" అని మరోవిధంగా చెప్పడమే.

ప్రకటనలో ఉపయోగింపబడ్డ దాదాపు అన్ని అంకెలు (సంఖ్యలు) 52వ పేజీ జాబితాలో నీవు కనుగొంటావు.[33] ఈ అంకెలు (సంఖ్యలు) ఒకటి, మూడు, నాలుగు, పది అనేవాటితో ఎలా సంబంధం కలిగి ఉన్నాయో జాగ్రత్తగా గమనించు. నీవు ప్రకటన చదివేటప్పుడు ఈ జాబితాను నీకు ఎదురుగా ఉంచుకో.

పూర్ణమైన ఈ అంకెలు (సంఖ్యల)తో పాటు, కొన్ని భిన్నాలు ప్రకటనలో ఉపయోగించ బడ్డాయి. సాధారణంగా వీటి అర్థం "భాగమే మొత్తం కాదు" అనేది ($^1/_{10}$ = చిన్న భాగం, $^1/_4$ = కొంత కొంచెము, $^1/_3$ = గణ్యమైన భాగము[34]). అన్ని కాకపోయినా, వీటిలో కొన్ని దేవుని తీర్పులకు సంబంధించినవై ఉన్నందున, ఈ భిన్నాలు "మిగిలినది తరువాత వస్తుందనే" అర్థంతో, "భాగం చెల్లింపబడింది" అని ప్రకటన పలుకుతున్నట్టు మెగ్విగన్ అన్నాడు.[35]

నేను ఈ భాగాన్ని ముగించక ముందు, ప్రకటన గ్రంథంలోని అంకె (సంఖ్య)లను వ్యాఖ్యానించడాన్ని గూర్చి రెండు హెచ్చరికలివ్వగోరుతున్నాను:

(1) నీ ఊహను వెర్రిగా పోనియ్యకు. బ్రూస్ మెట్జరు యిలా హెచ్చరించాడు: "ప్రకటన గ్రంథము ప్రాథమికంగా మన ఊహకు అప్పీలు చేయబడిన ఏకైక గ్రంథం – అయినా, అది యిష్టానుసారంగా తిరిగే ఊహ కాదు, కాని క్రమబద్ధమైన ఊహయై ఉంది."[36] పాత నిబంధనలోను, యూదుల రచనలలోను – ప్రత్యేకించి అపొకలిప్టిక్ సాహిత్యంలో ఉపయోగింపబడిన సంఖ్యలను పరీక్షించిన ఫలితంగా ఈ గురుతుల భావాలు చెప్పబడ్డాయి. ఈ భావనలు ప్రకటన గ్రంథం కొరకు కనిపెట్టినవి కావు; ఎవరో హద్దులులేని ఊహల ఫలితంగా తెచ్చి ప్రకటన గ్రంథాన్ని వ్యాఖ్యానించడానికి మీద పెట్టినవి కావు.

(2) ఇంద్రజాలకుని సంఖ్యా శాస్త్రమే అపొకలిప్టిక్ సాహిత్యంలోని సంఖ్యలు ఉపయోగించే విధానం కాదని గ్రహించాలి.[37] "సంఖ్యలకు ఇంద్రజాలకుని అర్థం మానవ జీవితం మీద ప్రభావాన్ని కనుపరచేదిగా ఊహించబడేది."[38] జే. బి. సెగల్ యిలా అన్నాడు, "ఐగుప్తులోని గొప్ప పిరమిడ్ల లెక్కలవలె బైబిలు సాంఖ్యక శాస్త్రం పగుళ్లకు, పగిలిన కుండలకు, ప్రాణమునకు ఆపద తెచ్చే ఆకర్షణ ఉంటుంది – జ్ఞానులకు సయితం వారి తక్కువ కాపాడబడిన క్షణాల్లో."[39] ఇంద్రజాలకుని సంఖ్యాశాస్త్రము భవిష్యత్తును తెలిపే మూఢనమ్మకాలకు వినియోగింపబడుతుంది. అది జ్యోతిష్యంతోను, భవిష్యత్తును తెలిపే యితర వాడుకలతోను కూడినదైయుంది,[40] ఈలాటి వాటిని బైబిలు ఖండిస్తుంది (ద్వితీయో. 18:9–13; యెషయా 47:8–15). ఇంద్రజాలకుని సంఖ్యా శాస్త్ర అర్థరహితమైన తీర్మానాలనుండి, ఆరోగ్యకరమైన ఈ గురుతుల ప్రయోగం ఎంతో దూరంగా తొలిగించబడింది.

పౌలునుండి కొన్ని మాటలు సేకరించి ఈ క్రింది సలహాను నేను నీకివ్వనిమ్ము: "[సంఖ్యలను గూర్చి] నేర్పులేని మూఢుల వితర్కములు జగడములు పుట్టించునని యెరిగి అట్టివాటిని విసర్జించుము." (2 తిమోతి 2:23 చూడు.)

# ముగింపు

అధిక సమాచార భారంచేత నీవు నీరసపడితే, ప్రోత్సాహకరమైన కొన్ని మాటలను నీకు త్వరగా యివ్వనిమ్ము:

(1) ఇందులోను రాబోయే పాఠంలోను యివ్వబడిన వివరాలన్నిటిని గూర్చి కలతచెందకు. చెప్పబడిన సాధారణమైన పాయింట్లను నీవు గ్రహించావని అనుకున్న తరువాత, పాఠం చివరనున్న కొన్ని ప్రశ్నలకు జవాబులు చెప్పు, నీవు అలా చేస్తుండగా, పాఠ్య భాగంలోనే వాటి జవాబుల క్రింద గీత గీయుము – నీవు జ్ఞాపకం పెట్టుకొనవలసిన వాస్తవాలను అది తిరిగి గుర్తుకు తెస్తుంది.

(2) ఈ వాస్తవాన్ని పట్టుకొనియుండు: ప్రకటనను గూర్చి నీకు ఎక్కువగా అర్థమైనా కాకపోయినా, దేవుని సహాయంతో, మనం నేర్చుకోవాలని ఆయన ఉద్దేశించిన ప్రాథమిక సత్యాలను నీవు కనుగొనగలవు. రాబర్ట్ మౌన్సు సూచించినట్టు, "... ప్రకటనయొక్క ప్రాథమిక సత్యాలు ... దానిలోని మొత్తంమీదనున్న సందేశం కొరకు దాన్ని చదివేవారికీ, వివరాలకొరకు అత్యధికమైన ఆరాటం కనుపరచే శోధనను ప్రతిఘటించే ప్రతి ఒక్కరికీ లభ్యమౌతాయి."[41]

---

సూచనలు

[1]ఇది ఒక ప్రాచీన భాషా వాడుక. [2]Sun "soon"అని ఉచ్చరింపబడుతుంది. [3]ఇది ఉపమానం వంటిదే, దానికి అక్షరార్థం, "దాని ప్రక్కన విసరబడినది." [4]*American Heritage Electronic Dictionary,* 3d ed. (1992), s.v. "symbol." [5]నీవు ఉండే చోట అర్థాన్ని తెలిపే ఉదాహరణకు మార్చు. [6]Earl F. Palmer, *1, 2, 3 John & Revelation,* The Communicator's Commentary Series, vol. 12 (Dallas: Word Publishing, 1982), 102. [7]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 15. [8]ఇక్కడ ఒక సాధారణమైన సూత్రముంది: అది అసాధ్యమో లేక నమ్మదగినదో కాకుంటే, అసంబద్ధమో లేక అసంగతమో అందులో లేకుంటే, అవినీతి తీర్మానాలతో కూడినదై ఉండకుంటే, సందర్భం అలంకార ప్రయోగాన్ని డిమాండ్ చేయకుంటే, అలంకార భాషా ప్రయోగమున్నట్టు దైవప్రేరేపిత రచయిత చెప్పకుంటే లేదా అలంకార భాష ఉపయోగించినట్టు సహజ జ్ఞానము తెలుపుతుంది. [9]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 48. [10]కొన్నిసార్లు అసలు గురుతుకంటె వివరణయే గ్రహించడానికి కష్టము, కష్టతరముగా ఉంటుంది (13:18; 17:9, 10).

[11]"నాథా, ఎందాక?" అనే పాఠంలో 1:4, 5పై నోట్సును ఈ పుస్తకంలో చూడు. [12]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 58. [13]హింసను ఎదుర్కొనేటప్పుడు సయితం వెలుగును మరుగు చేయకూడదని ప్రభువు సంఘానికి వర్తింపజేయవచ్చు. [14]Summers, 50. [15]"ఫ్లోటు" అంటే అలంకరింపబడినది లేక కదలే వేదికమీద లాగుకొనిపోయేది లేక సైనిక విశ్వాసంలో నడిపింపబడేది. [16]నీ మనస్సులో ఒక నమూనాను స్థిరపరచ ప్రయత్నించడానికి పాఠంలో మూడు స్టెప్స్‌లను ఉపయోగించాను, ముఖ్యంగా తొలి పాఠాలలో అప్పుడప్పుడు వీటిని ప్రస్తావిస్తాను. [17]వ్యాఖ్యాన శాస్త్ర సమాచారం అందుబాటులో ఉంటే, వ్యాఖ్యాన శాస్త్ర సూత్రాలను చూడడం మేలుగా ఉంటుంది. An old classic is *Hermeneutics* by D. R. Dungan (N.p.; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.). [18]Hugo McCord, *The Royal Route of Revelation* (Nashville: 20th Century Christian, 1976), 8. [19]Summers, 21. [20]ఎత్తయిన భవనాలకు "పదమూడవ అంతస్థు చిత్రించారు." "పన్నెండవ అంతస్థునుండి" "పద్నాల్గవ అంతస్థు" చిత్రిస్తారు. పదమూడు అశుభంగా భావించబడడానికి ఒక మార్గం ప్రభురాత్రి భోజన సమయంలో యూదా పదమూడవ అతిథిగా సిద్ధాంతీకరించబడ్డాడు.

[21]దేహము ముఖమంతా ఎర్రమచ్చలు పడే చిన్నపిల్లల జబ్బు మీజిల్స్. [22]"త్రినిటీ" అనేది లాటిన్ పదం. "ఒకటిలో మూడు" అనేది దాని భావం. అది బైబిలు పదం కాదు. బైబిలు భావనను తెలుపడానికి ఉపయోగింపబడింది. [23]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 43. [24]Summers, 22. [25]పకటనలో, ఏడు విషయాలు తరచుగా మూడింటిని నాలుగుతో కలపడంవలన వస్తుంది (లేక నాలుగుతో మూడింటిని కలిపినా వస్తుంది). [26]లేఖనములన్నిటిలో (సృష్టి ఆరంభ దినాలు మొదలుకొని) అన్నిటిలో "ఏడు" అనే అంకె వస్తుంది. [27]Summers, 23. [28]డెసిమల్ సిస్టంకు యిది ముందున్నది కావచ్చు. బైబిలు పదిని ఉపయోగించడంలో ఎరుకైనది పది ఆజ్ఞలు. [29]పరిపూర్ణమైన ఘనపరిమాణం పరిపూర్ణతకు మరొక ఉదాహరణయై ఉంది (21:16 చూడు). ఇది పదిని ఘనపరిమాణ రూపంలో చూడడం (10 x 10 x 10 లేదా 1000) సంపూర్ణతకు లేక సంపూర్ణతకు పరిపూర్ణ గురుతైయుంది. [30]ఏడుతో సంబంధంగల ఒక అంకె, అయితే అది జాబితాలో కన్పించినది 17:11లో వినియోగింప "ఎనిమిదవ" అనే వానిని లెక్కించలేదు ఎందుకంటే ఎనిమిది ఏడులో ఒకటైయుంది – అంటే, క్రూరమృగపు ఏడు తలలలో అది ఎలాగో యిమిడిపోయింది. అందువలన "ఏడు" భావంలో కాకుండ ఎనిమిదికి ప్రత్యేకమైన స్థానం ఆ లేఖనంలో లేకుండపోయింది.

[31]ఆ దినాల్లో ఎక్కువ మంది యూదులకు "ఆరు" అనేది – నేటి జనులకు పదమూడు ఉన్నట్టుండేది. 4, 5 అధ్యాయాలలో నాలుగు జీవులకున్న ఆరేసి రెక్కలు సవాలు చూపుతున్నాయి (మూడు జతల రెక్కలుగా వాటిని భావించవలసియుండవచ్చు). [32]"కాలములు" అనే తక్కువైన బహువచన అంకె: రెండుసార్లు. [33]ట్రూత్ ఫర్ టుడేకు NASB వాడడం అలవాటు – ప్రకటన స్టడీకి కూడ అదే ఉపయోగింపబడుతుంది. ప్రాచీన బరువులు, కొలతలు NASB నవీనం చేస్తుంది. బైబిలు పుస్తకాలలో ఎక్కువగా అది సహాయపడుతుంది. ప్రకటన గ్రంథంలోనైతే కొన్ని వచనాలలో సంఖ్యల గురుతులను అది పాడుచేస్తుంది. ఉదాహరణకు, పరిశుద్ధ పట్టణము 1500 మైళ్ల పొడవు, వెడల్పు, ఎత్తు అని ఉంటుంది (21:16) –అయితే జాబితాలో 1500 కన్పించదు. KJV, NKJV, ASV, RSVల్లోను యితర తర్జుమాల్లోను దాని కొలత నిజంగా 12,000 ఫర్లాంగులు (అక్షరార్థంగా, *stadia*) – 12,000 మన జాబితాలో ఉంది. [34]1/3 అనేదానికి మరొక భావన, ఏదైనా మూడింటిగా భాగించితే అది – బలహీనమైపోతుంది. [35]McGuiggan, 163. [36]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 11. [37]"Numerology" అంటే అక్షరార్థంగా "సంఖ్యల పఠనం" అందువలన అది తప్పుడు పదం ఏమీ కాదు. అది యింద్రజాలపు ప్రయోగంగా సంఖ్యలు అనేకుల మనస్సుల్లో ఉన్నందున, ప్రకటనలో అంకెలు (సంఖ్యలు) గురుతుల రూపంగా ఉపయోగింపబడిన దానికి ఆ పద ప్రయోగం చేయకుందుము. [38]*American Heritage Electronic Dictionary,* 3d ed. (1992), s.v. "numerology." ఇంద్రజాల సంబంధమైన లేక బూటకమైన చర్చలకు ప్రయత్నం బైబిలు అంతటిలోనుండి తీయబడినవి వాటిలో కన్పిస్తాయి: Earl F. Palmer, *1, 2, 3 John & Revelation,* The Communicator's Commentary Series, vol. 12 (Dallas: Word Publishing, 1982), 108-9, and John J. Davis, *Biblical Numerology* (Grand Rapids, Mich.: Baker Book House, 1968), 125-49. అతని దీర్ఘమైన చర్చకు చివరిలో, డేవిస్ యిలా అన్నాడు: "బైబిలు సంఖ్యా శాస్త్రాన్ని గూర్చి చెప్పుతూ, దాన్ని ప్రోత్సహించేవారి మాటలను, పద్ధతులను సరియైన వ్యాఖ్యాన పద్ధతిగా ఎంచరాదు" (148వ పేజీ). [39]J. B. Segal, "Numerals in the Old Testament," *Journal of Semitic Studies* (Spring 1965) 10:2. [40]*Grolier Multimedia Encyclopedia* (1995), s.v. "fortune-telling," by Benjamin Walker.

[41]Robert Mounce, notes on the Book of Revelation, *The NIV Study Bible,* gen. ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1924.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రకటనలోని గురుతులు నిన్ను భయపెడుతున్నాయా?
2. దాని ప్రాథమిక సందేశాలను గ్రహించడానికి ప్రకటనలోని ప్రతి వివరము గ్రహించనవసరమా?
3. "గురుతు" అనే మాటకు అర్థమేమి? ఈ పాఠంలో యివ్వబడినవి కాక గురుతులకు యితర ఉదాహరణలను నీవు యోచింపగలవా?
4. ఈ పాఠం ప్రకారం, ప్రకటనను అర్థం చేసికొనడంలో గమనించవలసిన ప్రాముఖ్యమైన సూత్రమేది?
5. అలంకార భాషను వ్యాఖ్యానించే ఏ రెండు ప్రత్యేకమైన సూత్రాలు యివ్వ బడ్డాయి? వాటిని చర్చించు.
6. దర్శనములోని ప్రతి వివరణ ప్రాముఖ్యమా? వివరణలోని ఎక్కువ వాటి ఉద్దేశమేమి?
7. బైబిలు వ్యాఖ్యానంలోని ఏ మూడు సాధారణమైన సూత్రాలను ఈ పాఠంలో ఇచ్చారు? వాటిని చర్చించు.
8. ఒక ప్రత్యేకమైన గురుతు యొక్క భావం నిశ్చయించడం అసాధ్యమైనప్పుడు మనం ఏమి చేయాలి?
9. ప్రకటనలో ఏ నాలుగు రకాలైన గురుతులు ప్రధానంగా ఉన్నాయి?
10. బైబిలు రచనా కాలంలో, సంఖ్యలు ఎల్లవేళల అక్షరార్థంగానే వినియోగింప బడ్డాయా?
11. ఈ పాఠం ప్రకారం, ప్రకటనలోని ఎక్కువ సంఖ్యలు (అంకెలు) ఏ మూడు (అంకెలు) సంఖ్యలనుండి వచ్చాయి?
12. సంపూర్ణతను సూచించడానికి ఏ ప్రాథమిక (అంకె) సంఖ్యలు చెప్పబడ్డాయి?
13. ఈ పాఠంలో "666"కు ఏ గురుతు ప్రాముఖ్యత సూచింపబడింది.
14. "1000" యొక్క గురుతు ప్రాధాన్యత ఏమి?
15. "144,000లో" గురుతు ప్రాధాన్యత ఏమి?

## ప్రకటనలో ఉపయోగింపబడిన సంఖ్య గురుతులు

**1** = ఒకటి (ఒకటి మాత్రమే)

**2** (1+1) = బలపరచబడెను

**3** = దేవుని అంకె

**3½** (7లో సగం) = అసంపూర్ణమైన (42 మాసాలు; 1,260 దినాలు; "కాలము, కాలములు, అర్ధకాలము" = 3½ సంవత్సర శ్రమకాలం, భవిష్యత్ నిరీక్షణతో గుప్తమైనది)

**4** = సృష్టి అంకె (సృష్టి సంబంధమైన అంకె, మానవ జాతి)

**5** (పదిలో సగం) = పరిమితియైన బలం

**6** (7 - 1) = అపరిపూర్ణత (చెడుగు, మోసము, అంతిమ ఓటమి)

**7** (3 + 4) = పరిపూర్ణత (పవిత్రమైన సంపూర్ణత)

**10** = మానవ సంపూర్ణత (పూర్ణమైన లేక శక్తి)

**12** (3 X 4) = మతసంబంధమైన సంపూర్ణత

**24** (2 X 12) = మతసంబంధమైన సంపూర్ణత అధికం అయింది.

**40** (4 X 10) = మానవ స్థాయిలో సంపూర్ణత

**42** (3½ చూడు)

**144** (12 X 12) = మతసంబంధమైన సంపూర్ణత యొక్క సంపూర్ణత

**666** (6 చూడు) = అపరిపూర్ణత, దుష్టత్వం, మోసం, ఓటమిని అత్యధికం చేయబడింది

**1,000** (10 X 10 X 10) = సంపూర్ణత యొక్క సంపూర్ణత సంపూర్ణత

**1,260** (3½ చూడు)

**1,600** (4 X 4 X 10 X 10) మానవ స్థాయిలోని మొత్తం

**7,000** (7 X 1,000) = సంపూర్ణత అత్యధికం చేయబడింది.

**12,000** (12 X 1,000) = సంపూర్ణత అత్యధికం చేయబడింది

**144,000** (144 X 1,000) = సంపూర్ణత అత్యధికం చేయబడింది

**200,000,000** (2 X అనేక 10లు) = త్రోసివేయకూడని బలము

**1,000,000,000** మరియు ఎక్కువ = లెక్కింపజాలని, మానవ గ్రహింపుకు మించినది